# దూరవిద్యా డిగ్రీలతో ఇబ్బందా?

**ఆంధ్రా యూనివర్సిటీలో దూరవిద్య ద్వారా బీఏ డిగ్రీ, పీజీ పూర్తిచేశాను. ఇలాంటి డిగ్రీలకు ఈమధ్య విలువ ఇవ్వడం లేదు. (ఉదాహరణకు డీఈడీ, బీఈడీ కోర్సులు కూడా). భవిష్యత్తులో నా డిగ్రీలకు ఇబ్బంది వస్తుందా? వీటికి రెగ్యులర్ డిగ్రీలతో సమాన ప్రాధాన్యం ఎప్పటినుంచి ఇస్తారు? – శ్రీహరి**

■ డిగ్రీ, పీజీలను దూరవిద్య/ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదివినా, రెగ్యులర్‌గా చదివినా వాటి విలువల్లో ఎలాంటి మార్పు ఉండదు. అన్ని రకాల డిగ్రీలను వివిధ యూనివర్సిటీలు యూజీసీ నిబంధనలకు లోబడే జారీ చేస్తాయి. డిగ్రీని దూరవిద్య/ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదివిన చాలామంది సివిల్ సర్వీసెస్, అధ్యాపక ఉద్యోగ పరీక్షలు రాసి ఉన్నతోద్యోగాలు చేస్తున్నారు. సాధారణంగా ఉద్యోగ నోటిఫికేషన్లలో డిగ్రీ/ పీజీ నిర్ధారిత శాతం మార్కులుండాలని మాత్రమే పేర్కొంటారు. డిగ్రీ/ పీజీ రెగ్యులర్‌గానే చదివి ఉండాలని ఉండదు. స్వల్పంగా కొన్ని బోధన/ పరిశోధన ఇంటర్వ్యూల్లో మాత్రం రెగ్యులర్ డిగ్రీలకు కొంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల యూజీసీ జారీ చేసిన అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ నిబంధనల ప్రకారం రెగ్యులర్/ దూరవిద్య/ ఆన్‌లైన్ ద్వారా చదివిన కోర్సుల మధ్య తేడా ఏమీ లేదు. జాతీయ విద్యావిధానం-2020 పూర్తిస్థాయిలో అమలైనపుడు అన్ని రకాల డిగ్రీలనూ ఒకే విధంగా పరిగణించే అవకాశం ఉంది. బీఈడీ, డీఈడీ లాంటి ఉపాధ్యాయ శిక్షణ కోర్సులను రెగ్యులర్‌గా మాత్రమే చేయాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలు చెబుతున్నాయి. ఉపాధ్యాయ శిక్షణ కోర్సులను దూరవిద్య ద్వారా చేసే అవకాశం లేదు. అదేవిధంగా ఇంజినీరింగ్, మెడిసిన్, ఎల్ఎల్‌బీ లాంటి ప్రొఫెషనల్ కోర్సులను కూడా దూరవిద్యా విధానంలో చేసే అవకాశం లేదు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

# 'నెటికెట్' పాటిద్దాం!



**మనందరికీ 'ఎటికెట్' తెలుసు.. నలుగురిలో ఉన్నప్పుడు పాటించవలసిన మర్యాదలు. కానీ ఇప్పుడు కొత్తగా 'నెటికెట్' గురించి కూడా తెలుసుకోవాలి! ఎందుకంటే ఇవి డిజిటల్ ప్రపంచంలో పాటించాల్సిన కనీస మర్యాదలు. సర్వం డిజిటల్‌మయమై ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ జీవితాలు, కెరియర్లు ఉంటున్న ఈ తరుణంలో ఒకరితో ఒకరికి సరైన సంబంధాలు ఉండేందుకు ఈ నెటికెట్ చాలా అవసరం. మరి దీని గురించి ఇంకా తెలుసుకుందామా!**

పూర్వం ఎవరైనా ఇంటికి వస్తే భోంచేసి వెళ్లేవరకూ ఇంట్లో వారు ఊరుకునే వారు కాదు, అది అప్పటి మర్యాద! ప్రాంతాన్ని బట్టి, కుటుంబాలను బట్టి ఒక్కొక్కరిదీ ఒక్కో మర్యాద. వాస్తవిక ప్రపంచంలో ఉన్నట్టుగానే ఆన్‌లైన్ ప్రపంచంలోనూ కొన్ని పాటించాల్సిన విలువలున్నాయి. వీటినే నెట్ పరిభాషలో 'నెటికెట్' అంటున్నారు. ఈ మాట నెట్, ఎటికెట్ అనే పదాల కలయికతో ఆవిర్భవించింది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎలా ఉన్నా.. ఇవి అధికారులు, పనిలో సహచరులు, అంతగా పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడేటప్పుడు తప్పకుండా పాటించాల్సిన నియమాలు. వీటి గురించి కెరియర్ కౌన్సెలింగ్ నిపుణులు ఇలా వివరిస్తున్నారు.

## 1 ఎందుకు..

నిజానికి ఆన్‌లైన్‌లో మాట్లాడేటప్పుడు మనం ఎవరో అవతలి వారికి తెలియదులే అనే ఒక విధమైన భావం ఉంటుంది. కానీ అది సరికాదు. వాస్తవ ప్రపంచంలో మనం ఎదుటివారితో సంభాషించేటప్పుడు, వారిని కలిసేటప్పుడు పాటించే మర్యాదలనే ఇంటర్నెట్‌లోనూ అమలు చేయాలి. మనం మాట్లాడేది కంప్యూటర్లు, ఫోన్లతో కాదు, అవతలి ఉన్నది సైతం వ్యక్తులే అనే విషయం నిరంతరం గుర్తుంచుకోవాలి. బయట ఎలా అయితే మంచి పౌరులుగా నడుచుకుంటామో ఆన్‌లైన్‌లోనూ అదే విధంగా ఉండాలి. రాతపూర్వకంగా జరిగే సంభాషణలు, ఈ-మెయిల్స్ వంటి వాటిలో ఇది కచ్చితంగా పాటించాలి. ఇలా జరిగే సంభాషణలు మరీ తేలికగా కాకుండా అలా అని మరీ గంభీరమైన విధంగానూ లేకుండా చూసుకోవాలి. ఇదే సమయంలో సాంస్కృతిక భేదాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎదుటివారి భాష, పరిమితులను అర్థం చేసుకుని నడుచుకోవాలి.

## 2 మంచి మాటలే..

ప్రతి ఒక్కరిలోనూ ఒక చెడు కోణం ఉంటుంది. కానీ సమూహంలో విచక్షణతో మసులుకుంటారు. ఆన్‌లైన్‌లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. స్నేహపూరిత, మర్యాదపూర్వక సంభాషణలు పరిచయాలను పదిలంగా ఉంచుతాయి. ఒక విషయంతో విభేదించినప్పుడు కూడా అవతలి వారికి మర్యాద ఇస్తూనే తెలియజేయాలి. నెటికెట్ ముఖ్యంగా పొలైట్‌నెస్, ప్రొఫెషనలిజం కోసం ఉద్దేశించినది.

## 3 రాతలోనూ..

సాధారణంగా ఆన్‌లైన్‌లో పూర్తిగా క్యాపిటల్ లెటర్స్‌లో రాసే వాక్యాలను అరవడంగా భావిస్తారు. కానీ కొందరు తెలియక మనం చెప్పాలనుకుంటున్న విషయాన్ని నొక్కి చెబుతున్నాం అనుకుంటూ క్యాపిటల్స్‌లో రాస్తుంటారు. నిజానికి ఇది దురుసుతనాన్ని సూచిస్తుంది. అవసరమైన చోట చెప్పాలనుకుంటున్న విషయాన్ని ఎలా రాస్తున్నాం అనేది కూడా ముఖ్యం.

## 4 పూర్తిగా చదివాకే..

ఏదైనా సంభాషణల్లో పాల్గొనేటప్పుడు అప్పటివరకూ జరిగిన దాన్ని పూర్తిగా చదవాలి. అప్పుడు మాత్రమే మన సందేహాలు, ప్రశ్నలు, అభిప్రాయాలు వెలిబుచ్చాలి. అలా కాకుండా పైపైన చదివి మాట్లాడటం వల్ల ఎదుటివారికి తక్కువ అభిప్రాయం కలుగుతుంది.

## 5 భాష

ఏది రాసినా పంపేముందు మరొక్కసారి సరిగ్గా చూడటం తప్పనిసరి. వ్యాకరణ, అక్షర దోషాలు లేకుండా, చెప్పాలనుకుంటున్న విషయం సరిగ్గా అర్థమయ్యేలా రాశామా లేదా అనేది సరిచూసుకోవాలి. అలా లేని వాక్యాలను చదివి, వాటి అర్థం ఏమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించడం అవతలివారికి విసుగ్గా అనిపించవచ్చు. దాంతో అసలు విషయం పక్కకు వెళ్లిపోవచ్చు. ఈ-మెయిల్స్ రాసేటప్పుడు ఇది మరింత గుర్తుంచుకోవాలి.

## 6 ఇతరుల ప్రైవసీ

ఏ సందర్భంలో అయినా ఇతరుల పేరు, చిత్రాలు వినియోగించాల్సి వచ్చినప్పుడు కచ్చితంగా వారి అనుమతి తీసుకోవాలి. మనకు వచ్చిన మెయిల్స్‌ను అలాగే వేరే వారికి పంపకుండా, ముందుగా పంపిన వారి అనుమతితోనే పంపాలి. సీసీ (కార్బన్ కాపీ) కాకుండా, బీసీసీ (బ్లైండ్ కార్బన్ కాపీ) ఉపయోగించడం ఒక పద్ధతి. అలాగే వేరే వారు ఉన్న చిత్రాలు, వీడియోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నా ముందుగా వారికోమాట చెప్పడం ఉత్తమం. ఇతరుల ప్రైవసీని కచ్చితంగా గౌరవించాలి.

## 7 సమయం

మన తాతలు, తండ్రుల కంటే మనం వేగవంతమైన కాలంలో జీవిస్తున్నాం. ప్రపంచంలో ఏ మూల ఉన్నవారికి అయినా క్షణాల్లో సమాచారం అందిపోయే సమయమిది. ఏది చెప్పినా, మాట్లాడినా సూటిగా, వేగంగా చెప్పాలనుకుంటున్న విషయాన్ని తెలియజేయాలి. అనవసర విషయాలు చోటివ్వడం, చెప్పాల్సిన వాటిని ఆఖరివరకూ నాన్చడం వంటివి చేయకూడదు. ఎదుటివారి సమయాన్ని వృథా కానివ్వకూడదు.

## 8 పట్టించుకోకుండా..

ఆన్‌లైన్‌లో ఉండే అందరూ నెటికేట్ పట్ల అవగాహన ఉన్నవారు కాకపోవచ్చు. అందువల్ల మనం మర్యాదగా ప్రవర్తించినా ఎదుటివారి నుంచి అటువంటి తరహా ప్రవర్తన ఎదురుకానప్పుడు పట్టించుకోవడం, ప్రతిస్పందించడం కంటే దూరంగా ఉండటం ఉత్తమం అంటారు నిపుణులు. ఒకవేళ పెద్ద తప్పులుగా అనిపించినప్పుడు నలుగురిలోనూ కాకుండా ప్రైవేట్ మెసేజ్ ద్వారా తెలియజేస్తే వారిని నొప్పించకుండా ఉంటుంది. కానీ ఎక్కువ సందర్భాల్లో ఊరుకోవడం అంత ఉత్తమం లేదనే పాత సామెతనే కొత్తగా నిపుణులు సూచిస్తున్నారు.

## 9 దుర్వినియోగం చేయకుండా..

మిగతావారి కంటే టెక్నికల్‌గా కానీ ఇతర ఏ విధంగా అయినా మన చేతిలో పవర్ ఉంటే దాన్ని దుర్వినియోగం చేయకూడదు. ఉదాహరణకు సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్స్‌కు టెక్ సపోర్ట్ ఉంది కదా అని సహోద్యోగులు, ఇతరుల వేతన వివరాలు లాంటివి చూడటం అంత మర్యాదకరమైన ప్రవర్తనగా అనిపించదు.

## 10 కోపంలోనూ..

ఆన్‌లైన్ సమాజంలో వాదోపవాదాలు, వ్యక్తిగత దూషణల వంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయి. ఏ కారణంతోనైనా ఇటువంటి వాటిలో పాలుపంచుకోకపోవడం ఉత్తమం. ఎంత కోపంలో అయినా అసభ్య పదజాలం ఉపయోగించడం, బెదిరింపులకు దిగడం వంటివి న్యాయపరంగానూ సమస్యలు తెచ్చిపెట్టగలవు. అందువల్ల ఇటువంటి గొడవలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**'ఆహా.. ఏమి రుచి' అంటూ మైమరచి తినేలా వండాలంటే పాకశాస్త్రంలో ప్రావీణ్యం ఉండాలి. రుచిగా వండటం ఒక్కటే కాదు.. మరెన్నో దీనిలో భాగమైవుంటాయి. పోషకాలు, వంటలో అనుసరించాల్సిన ప్రమాణాలు, వంట సామగ్రి సేకరణ, వండిన పదార్థాలను చక్కగా అలంకరించడం... ఇవన్నీ శాస్త్రీయంగా అధ్యయనం చేయటానికి జాతీయ స్థాయిలో ప్రత్యేకంగా కొన్ని సంస్థలు నెలకొల్పారు. వాటిలో కేంద్ర పర్యటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ ముఖ్యమైంది. ఈ సంస్థ నోయిడా, తిరుపతి కేంద్రాల్లో బీబీఏ, ఎంబీఏ కలినరీ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన వెలువరించింది.**



# కమ్మని రుచుల కలినరీ కెరియర్

ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం, అమర్‌కంటక్‌తో కలిసి, ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్లు బీబీఏ, ఎంబీఏ కలినరీ కోర్సులు అందిస్తున్నాయి. పరీక్షలో ప్రతిభతో ప్రవేశం కల్పిస్తారు. సీయూఈటీ (యూజీ/పీజీ) స్కోరుతోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సంస్థల్లో కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రాంగణ నియామకాల ద్వారా మేటి అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. హోటళ్లు, ఆతిథ్య, విమానయాన, పర్యటక సంస్థలు, ఆసుపత్రులు, కార్పొరేట్ కంపెనీలు, క్యాటరింగ్, షిప్పింగ్ సంస్థలు, రైల్వే, మిలటరీ... మొదలైనవాటిలో సేవలందించవచ్చు. భిన్న రంగాలకు చెందిన ప్రముఖుల దగ్గరా వీరికి అవకాశాలు లభిస్తాయి. సొంతగా ఫుడ్ కోర్టులు నిర్వహించవచ్చు. న్యూట్రిషన్ నిపుణులుగానూ నిలదొక్కుకోవచ్చు.

### బీబీఏ కలినరీ ఆర్ట్స్

**సీట్లు:** నోయిడా, తిరుపతి... ఒక్కో క్యాంపస్‌లో 120 చొప్పున ఉన్నాయి.

**విద్యార్హత:** 45 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ లేదా సమాన స్థాయి కోర్సుల్లో ఉత్తీర్ణత. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలైతే 40 శాతం. ద్వితీయ సంవత్సరం ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారూ దరఖాస్తు చేయవచ్చు.

**పరీక్ష:** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున వంద మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, సర్వీస్ సెక్టార్ ఆప్టిట్యూడ్ వీటిలో ఒక్కో విభాగం నుంచి 20 చొప్పున ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. రుణాత్మక మార్కులు లేవు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

### ఎంబీఏ కలినరీ ఆర్ట్స్

**సీట్లు:** ఒక్కో సంస్థలోనూ 30 ఉన్నాయి.

**అర్హత:** బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ లేదా కలినరీ ఆర్ట్స్ లేదా హాస్పిటాలిటీ కోర్సులు చదివినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత డిగ్రీలో 45 శాతం మార్కులు ఉండాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలైతే 40 శాతం సరిపోతాయి.


**పరీక్ష ఇలా:** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున వంద మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ఫుడ్ ప్రొడక్షన్, ఫుడ్ & బేవరేజ్ సర్వీస్, జనరల్ నాలెడ్జ్ & కరెంట్ అఫైర్స్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, సర్వీస్ సెక్టార్ ఆప్టిట్యూడ్ ఒక్కో విభాగం నుంచి 20 చొప్పున ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. రుణాత్మక మార్కులు లేవు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు: మే 25.**

**రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.**

**పరీక్ష తేదీ:** మే 26.

**వెబ్‌సైట్:** https://www.icitirupati.in/



## ఐహెచ్‌ఎంల్లో..

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం)ల్లో బీఎస్సీ హాస్పిటాలిటీ & హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును చదువుకోవచ్చు. వీటిలో ప్రవేశాలకు గడువు తేదీ పొడిగించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్- జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎన్‌సీహెచ్‌ఎం-జేఈఈ) పేరుతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష నిర్వహిస్తోంది. ఈ స్కోరుతో మొత్తం 78 సంస్థల్లో అవకాశం లభిస్తుంది. వీటిలో కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తోన్న 21 జాతీయ ఐహెచ్‌ఎంలు ఉన్నాయి. మిగిలినవి రాష్ట్ర స్థాయి, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్, ప్రైవేటు సంస్థలు.

### తెలుగు రాష్ట్రాల్లో...

కేంద్రం ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం) హైదరాబాద్, రాష్ట్రీయ సంస్థలైన డాక్టర్ వైఎస్ఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ తిరుపతి, తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంగారెడ్డి... ఎన్‌సీహెచ్‌ఎం-జేఈఈతో ప్రవేశం కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 11,995 సీట్లు ఉన్నాయి. ఐహెచ్‌ఎం- హైదరాబాద్‌లో 285, వైఎస్ఆర్ నిథమ్, హైదరాబాద్‌లో 120, తిరుపతి, మెదక్ ఐహెచ్‌ఎంలు ఒక్కో దానిలో 60 సీట్లు ఉన్నాయి. ఈ పరీక్ష స్కోరుతో పలు ఇతర సంస్థల్లోనూ చేరవచ్చు.

### పరీక్ష ఇలా...

పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. మొత్తం 200 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో న్యూమరికల్ ఎబిలిటీ అండ్ ఎనలిటికల్ ఆప్టిట్యూడ్ 30, రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్ 30, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్ 30, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 60, సర్వీస్ సెక్టార్ ఆప్టిట్యూడ్ 50 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 3 గంటలు. ప్రతి సరైన సమాధానానికీ 4 మార్కులు. తప్పు జవాబుకు ఒక మార్కు తగ్గిస్తారు. ప్రశ్నలు ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి.

### బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్

**అర్హత:** ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసినవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జండర్ రూ.450. ఈడబ్ల్యూఎస్ రూ.700. మిగిలిన అందరికీ రూ.1000

**ఆన్‌లైన్ దరఖాస్తులు:** ఏప్రిల్ 7 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు.

**పరీక్ష తేదీ:** మే 11

**పరీక్ష కేంద్రాలు:** ఏపీలో.. గుంటూరు, నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం. తెలంగాణలో.. హైదరాబాద్, వరంగల్.

**వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/NCHMäk

# వర్క్ ఫ్రమ్ హోమ్

## హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: సినాప్సే సెర్చ్ పార్ట్‌నర్స్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, గూగుల్ వర్క్‌ప్లేస్, ఎంఎస్-ఆఫీస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
☛ internshala.com/i/ce1d53

# హైదరాబాద్‌లో

## గ్రాఫిక్ డిజైన్

సంస్థ: క్రాక్ యూ
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ప్రీమియర్ ప్రో, కేన్వా
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 3
☛ internshala.com/i/0c1581

## జీగ్లర్ ఏరోస్పేస్

### 1. క్వాలిటీ అస్యూరెన్స్

నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడం, రాయడం, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, క్వాలిటీ అస్యూరెన్స్/ క్వాలిటీ కంట్రోల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/325730

### 2. బిజినెస్ డెవలప్‌మెంట్

నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/bca7b1

## కంటెంట్ స్ట్రాటజీ

సంస్థ: మిస్టర్ డాట్స్ సొల్యూషన్స్ (ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్.
నైపుణ్యాలు: కంటెంట్, డిజిటల్ మార్కెటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెట్ అనాలిసిస్, ప్రూఫ్‌రీడింగ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/828a1b

# తాజా ఇంటర్న్‌షిప్‌లు

## ఎంబెడెడ్ సిస్టమ్స్

సంస్థ: ల్యాబ్‌చైల్డ్ సొల్యూషన్స్
నైపుణ్యాలు: సీ ప్రోగ్రామింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
☛ internshala.com/i/aaf897

# విశాఖపట్నంలో

## డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: థింక్ బిగ్ గ్లోబల్
నైపుణ్యాలు: డిజిటల్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్,
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 9
☛ internshala.com/i/97e909

## సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: జామ్
నైపుణ్యాలు: డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 30
☛ internshala.com/i/77a439

# గుంటూరు, వైజాగ్‌లలో...

## బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: అమిటీ యూనివర్సిటీ
నైపుణ్యాలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, లీడ్ జనరేషన్, మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.25,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
☛ internshala.com/i/e75e91

# నోటీస్ బోర్డు

## ప్రభుత్వ ఉద్యోగాలు

### ఐపీపీబీలో ఎగ్జిక్యూటివ్ పోస్టులు

న్యూదిల్లీలోని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన దేశ వ్యాప్తంగా ఐపీపీబీ శాఖల్లో ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

● **ఎగ్జిక్యూటివ్:** 47 పోస్టులు (యూఆర్- 21, ఈడబ్ల్యూఎస్- 04, ఓబీసీ- 12, ఎస్సీ- 7, ఎస్టీ- 3)

**అర్హత:** ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్. **వయసు:** 01-03-2024 నాటికి 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. **వేతనం:** నెలకు రూ.30,000. **ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్/ గ్రూప్ డిస్కషన్/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు రుసుము:** రూ.750. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.150.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 05-04-2024. **వెబ్‌సైట్:** https://www.ippbonline.com/

### న్యూదిల్లీ, ఏఐఏఎస్‌ఎల్‌లో కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు

ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీస్ లిమిటెడ్, న్యూదిల్లీ - ఒప్పంద ప్రాతిపదికన 247 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

1. డిప్యూటీ టెర్మినల్ మేనేజర్: 02
2. డ్యూటీ ఆఫీసర్: 07
3. జూనియర్ ఆఫీసర్ - పాసింజర్: 06
4. జూనియర్ ఆఫీసర్ - టెక్నికల్: 07
5. కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 47
6. ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 12
7. యుటలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్: 17
8. హ్యాండీమ్యాన్: 119
9. హ్యాండీఉమన్: 30

**అర్హతలు:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో గ్రాడ్యుయేషన్, 10+2+3, ఎంబీఏ, బ్యాచిలర్ ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ, ఎస్ఎస్‌సితో పాటు పని అనుభవం.

**ఇంటర్వ్యూ తేదీలు:** ఏప్రిల్ 15, 17, 18, 19, 20 **ప్రదేశం:** పుణె ఇంటర్నేషనల్ స్కూల్ సర్వే నెం.33, లాన్ నెంబర్ 14, తినగ్రే నగర్, పుణె, మహారాష్ట్ర - 411032

**వెబ్‌సైట్:** https://www.aiasl.in/Recruitment

### న్యూదిల్లీ, ఏఐఏఎస్‌ఎల్‌లో జూనియర్ ఆఫీసర్లు

న్యూదిల్లీ, ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ - ఒప్పంద ప్రాతిపదికన 17 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

1. జూనియర్ ఆఫీసర్ - కస్టమర్ సర్వీసెస్: 1
2. ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 04
3. యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్: 02
4. హ్యాండీమ్యాన్: 03
5. హ్యాండీఉమన్: 07

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గ్రాడ్యుయేట్, 10+2+3, ఎంబీఏ, డిప్లొమా, ఐటీఐ, ఎస్ఎస్‌సీతో పాటు పని అనుభవం.

**వయసు:** జూనియర్ ఆఫీసర్ పోస్టుకు 35 ఏళ్లు, మిగతా పోస్టులకు 28 ఏళ్లు మించకూడదు.

**ఇంటర్వ్యూ తేదీలు:** ఏప్రిల్ 15, 16, 17

**ప్రదేశం:** గోకుల్ గ్రీన్స్, ఇస్కాన్ టెంపుల్ రోడ్, బి/హెచ్ ద్వారక గ్రీన్స్ సొసైటి, ఎయిర్‌పోర్ట్ రోడ్, రతియా - భుజ్

**వెబ్‌సైట్:** https://www.aiasl.in/Recruitment

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: **చదువు,** ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in